



# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680


మన అక్షరం - మన ప్రపంచం






సంపుటి : 3 | సంచిక : 231 | ఏప్రిల్ 18 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# డిఐజి మేడం నిబంధనలు వెంకట్ లాల్ కి వర్తించావా..?



- వరంగల్ ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ వెంకట్ లాల్ చేసే అక్రమ రిజిస్ట్రేషన్ల లో మీ వాటా ఎంత..?
- డిఐజి జిల్లా రిజిస్టర్ కి వాటాలు పంపిస్తాను అని వెంకట్ లాల్ ప్రచారం...,!

ఖిలా వరంగల్ ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్

- వెంకట్ లాల్ పై చర్యలు లేవంటే ..!

ఖిలా వెంకట్ లాల్ చేసే ప్రచారం నిజమేనా.?


- డి ఐ జి మేడం...?
- జిల్లా రిజిస్టర్ కు పెద్ద ఎత్తున ముట్ట చెప్పాడు అనే ప్రచారం..?

డి ఐ జి జిల్లా రిజిస్టర్ పై ఉన్నతాధికారులు దృష్టి పెడితే అసలు విషయం బయటకు వస్తుందని గుసగుసలు..

- " అక్రమ రిజిస్ట్రేషన్లకు ఇదిగో సాక్ష్యం..!

తన పరిధిలో ఉన్న ఓ నాన్ లేఔట్ వెంచర్ లోని ప్లాట్లు రిజిస్ట్రేషన్..!!

- అనుమతి లేని వెంచర్ లోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినందుకు హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ ను సస్పెండ్ చేసిన డిఐజి, "ఈ విషయంలో చూసీచూడనట్లు వ్యవహరించడంలో అంతర్యం ఏమిటి..?
- అదే తరహాలో అనుమతి లేని వెంచర్ లోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన "వెంకట్ లాల్"ని ఎందుకు సస్పెండ్ చేయరు..?
- ఖిలా వరంగల్ ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ కు నిబంధనలు ఎందుకు వర్తించవు..?
- ఇప్పటికైనా """ అక్రమ రిజిస్ట్రేషన్ల పట్ల సమగ్రమైన విచారణ చేపట్టలి ..




## ఈనెల 20న మేడిగడ్డకు సీఎం రేవంత్ రెడ్డి!

### కాటారంలో భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు!

మన దునియా,భూపాలపల్లి జిల్లా:ఏప్రిల్ 17

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20న భూపాలపల్లి జిల్లా మేడిగడ్డలో పర్యటిం చనున్నారు. ఈ నేపథ్యం లో కాటారం మండలం నస్తూరిపల్లిలో బహిరంగ సభ నిర్వహించనున్నా రు. సీఎం రేవంత్ రెడ్డి,



## ప్రధాని నరేంద్ర మోడీకి నాకు..భార్యల సమస్య లేదు: రాహుల్ గాంధీ!




## మహిళా 33% రిజర్వేషన్ బిల్లుకు బ్రేక్!

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17



భారతదేశ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మార్పుకు నాంది పలుకుతూ కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 16న పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో మూడు కీల క బిల్లును ప్రవేశపెట్టింది దేశ రాజకీయ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ బిల్లులు ఇప్పుడు


(మిగతా 2వ పేజీలో..)


## కేటీఆర్ పాదయాత్ర ఇప్పుడెందుకు.. కవిత ప్రశ్నల వర్షం

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17



పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని


(మిగతా 2వ పేజీలో..)

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# ప్రధాని నరేంద్ర మోడీకి నాకు..భార్యల సమస్య లేదు: రాహుల్ గాంధీ!

మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 17



మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై లోకసభలో చాలా హాట్ గా డిస్కషన్ నడుస్తున్న సమ యంలో అందరూ సీరియస్ గా చర్చలో ఉండగా..రాజీవ్ గాంధీ ప్రసంగం కొద్దిసేపు నవ్వులు పూయించారు,ప్రతీ ఒక్కరి జీవితంలో తల్లి, సోదరి, భార్య రూపంలో మహిళ లు ప్రభావం ఎంతో ఉంటుందని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, అన్నారు. మనం మహిళను ఒక శక్తిగా, ఒక జీవితాన్ని నడి పించే శక్తిగా చూస్తామని అన్నారు. ప్రతీ ఒక్కరు కూడా తల్లి, సోదరి, భార్య ద్వారా ఎంతో ప్రభావితమవుతారని అన్నారు. అయితే, రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేస్తూనే.. నాకు, ప్రధాని నరేంద్రమోడీ కి,భార్యల సమస్య లేదని అనడంతో ఒక్కసారిగా సభలో నవ్వులు విరబూశాయి. తన సోదరి, వయ నాడ్ ఎంపీ ప్రియాంకగాంధీ గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై చేసిన ప్రసంగాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించారు. తన సోదరి చేసిన ప్రసంగం అద్భుత మని కొనియాడారు. నిన్న, మా 20 ఏళ్ల రాజకీ య జీవితంలో బహుశా నేను చేయలని పనిని నా సోదరి 5 నిమిషాల్లో సాధించడం చూశాను. అదేటంటే ఆమె అమిత్ షాను నవ్వించింది, అని అన్నారు.

# ఈనెల 20న మేడిగడ్డకు సీఎం రేవంత్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. సరిగ్గా 2023 ఎన్నికల సమయంలో ప్రాజెక్టులోని కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో.. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇప్పటికీ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను బీఆర్ఎస్ ఖండిస్తోంది. అదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్..విచారణ జరిపి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే ఈ కమిషన్ ఏర్పాటు, అది సమర్పిం చిన నివేదికపై బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయగా.. దానికి సంబంధించిన తుది తీర్పు త్వరలోనే వెల్లడి కానుంది. ఈ నెల 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిని స్వయంగా పరిశీలించనున్నారు. గతంలో కుంగిపోయిన ఈ మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన..పిల్లర్లను పరిశీలించి.. పునరుద్ధరణ పనుల పురోగతిపై ఇంజి నీరింగ్ అధికారులతో రేవం త్ రెడ్డి,చర్చించనున్నారు. అదే సమయంలో కాళే శ్వరం పరిధిలోని గోదావరి నది వద్ద నిర్వహించినున్న సరస్వతి అంత్య పుష్క రాల ఏర్పాట్లపైనా సీఎం రేవంత్ రెడ్డి, సమీక్ష చేయ నున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేయనున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం




మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17

కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జశీశ్రీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మాన్సూన్‌కు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది..

# కేటీఆర్ పాదయాత్ర ఇప్పుడెందుకు.. కవిత ప్రశ్నల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. ఈరోజు (శుక్రవారం) జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.

సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తా..

ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.

అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశా..

ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు..

# మహిళా 33% రిజర్వేషన్ బిల్లుకు బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి)



దేశవ్యాప్తంగా పెను సంచలనానికి చర్చకు దారితీసాయి, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించి 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభ లో వీగిపోయింది. ఈ బిల్లుకు అనుకూలంగా 298 మంది, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. మొత్తం 528 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇందులో 352 ఓట్లు రావాల్సి ఉండగా.. మూడింట రెండింతల మెజార్టీ సాధించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. దీంతో మిగతా రెండు బిల్లులు నియోజకవర్గాల పునర్విభజన బిల్లు–2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు–2026లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్టు ప్రకటించింది. బిల్లు వీగిపోవడంతో లోక్ సభ నియోజకవర్గా లను 850కి పెంపునకు బ్రేక్‌లు పడ్డాయి. ఓటింగ్ ముగియడంతో స్పీకర్ సభను శనివారానికి వాయి దా వేశారు. రాజ్యాంగ సవ రణ బిల్లును ఓడించినందు కు ప్రతిపక్షాలపై కిరణ్ రిజిజు విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందాలంటే సభకు హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల ప్రత్యేక మెజారిటీ అవసరం. లోక్‌సభలో 537 మంది సభ్యుల ఉండగా.. మూడింట రెండు వంతుల మెజారిటీకి 360 సీట్లు అవసరం. 293 మంది సభ్యులున్న అధికార ఎన్డీ ఏకు 67 సీట్లు తక్కువగా ఉన్నాయి. రాజ్యసభలో మెజారిటీకి కావలసిన కీలక సంఖ్య 163 కాగా, 142 మందికి పైగా సభ్య లున్న ఎన్డీఏకు మెజారిటీ మార్కుకు 21 సీట్లు తక్కువగా ఉన్నాయి. గురువారం ప్రవేశపెట్టిన మూడు బిల్లులపై చర్చ అనంతరం.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్ర వారం వివరణ ఇచ్చారు. బిల్లును గంటలోనే మార్పు లు సభలో ప్రవేశపెడితే మద్దతు ఇస్తారా? అని ఆయన ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.లోక్‌సభ, రాష్ట్రాల ఆసెంబ్లీ స్థానాల పెంపునకు నియో జకవర్గాల పునర్విభజన బిల్లును కేంద్రం తీసుకొ చ్చింది. ప్రస్తుత 543 స్థానాలు ఉండగా.. వాటిని 850కి పెంచాలని యోచిం చారు. కానీ, దక్షిణాది రాష్ట్రాలకు దీని వల్ల అ న్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమైంది. మోదీ ప్రభుత్వం మాత్రం ఎవరికీ అన్యాయం జరగ దని, వారికి ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పింది.


















# డిఐజి మేడం నిబంధనలు వెంకట్ లాల్ కి వర్తించావా..?

మన దునియా/ వరంగల్ క్రైం బ్యూరో : ఏప్రిల్17

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో తన పలుకుబడితో ఏది చేసినా చెల్లుతుందని, మిగిలిన అధికారులకు వర్తించిన నిబంధనలు తనకేమాత్రం వర్తించవని ఆ సబ్ రిజిస్ట్రార్ ధీమా వ్యక్తం చేయడం గమనార్హం. తనకు ఉన్నతాధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని తనేంచేసినా చర్యలు తీసుకోరని“ వెంకట్ లాల్“ బరితెగించినట్లు కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. “వెంకట్ లాల్“ అక్రమాలపై వరుస కథనాలను ప్రచురిస్తున్న “మన దునియా“ నిబంధనలకు విరుద్ధంగా తను రిజిస్ట్రేషన్ చేసిన ఓ నాన్ లేఅవుట్ వెంచర్ లోని వివరాలను బహిర్గతం చేస్తుస్తోంది. “వెంకట్ లాల్“ పరిధిలోని వెలసిన అక్రమ వెంచర్ లోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన ఆ సబ్ రిజిస్ట్రార్ ప్రతి ప్లాటుకు ఓ ధర నిర్ణయించి వసూళ్లకు పాల్పడ్డట్లు ఆరోపణలు ఉన్నాయి. ఖిలా వరంగల్ ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ డిఐజి జిల్లా రిజిస్టర్ కనుసన్నల్లోనే వల్ల అండతోనే అక్రమ రిజిస్ట్రేషన్ల చేస్తున్నట్టు కార్యాలయంలో ప్రచారం జరుగుతుంది విజిలెన్స్ అధికారుల దాడులు వెంకట్ లాల్ ను ఏం చేయలేవని వెంకట్ లాల్ కు డిఐజి జిల్లా రిజిస్టర్ అండదండలు తనకు ఉందని తను చేసే అక్రమ రిజిస్ట్రేషన్ల లో డిఐజి జిల్లా రిజిస్టర్ కి వాటాలు పంపిస్తాను అని వెంకట్ లాల్ ఖిలా వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో ప్రచారం చేసుకుంటున్నాడు అనేది కాదనలేని సత్యం.డి ఐ జి ఆదేశాలతో హనుమకొండ ఆర్ ఓ రిజిటర్లను ఇద్దరిని సస్పెండ్ చేసిన డిఐజి జిల్లా రిజిస్ట్రార్ అచ్చం అదే తరహాలో తన పరిధిలోని అనుమతి లేని వెంచర్ లోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన “వెంకట్ లాల్“పై ఎందుకు చర్యలు తీసుకోరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. డి ఐ జి జిల్లా రిజిస్టర్ లు ఖిలా వరంగల్ ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ పంపించే మామూళ్ల మత్తులో ఉన్నారు అనే వాదనకు బలం కాదనలేని విడందంగా డి ఐ జి జిల్లా రిజిస్టర్ కి వాటాలు అందుతున్నాయి కాబట్టే ఖిలా వరంగల్ ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ వెంకట్ లాల్ పై ఉన్నతాధికారులు చర్యలు చేసుకోవటం లేదని వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది ఎప్పటికైన వెంకట్ లాల్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే...?

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ర్యాగింగ్ వేధింపులకు మెడికో బలి ఉస్మానియా ఆసుపత్రిలో గిరిజన పీజీ విద్యార్థి ఆత్మహత్య

**రిజర్వేషన్ వల్ల సీటు వచ్చిందంటూ అవమానాలుడ అధిక డ్యూటీలతో మానసిక వేధింపులుడ నిందితులపై హత్యకేసు నమోదు చేయాలని కుటుంబం డిమాండ్**

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 17**



హైదరాబాద్: ర్యాగింగ్ భూతం మరో అమాయక ప్రాణాన్ని బలిగొంది. ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న గిరిజన విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. సీనియర్ల వేధింపులు, అవమానాలు తట్టుకోలేక ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.జడ్చర్ల పరిధిలోని పాల్గడ్డ తండాకు చెందిన కాట్రావత్ సురేష్ నాయక్ ఇటీవల ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ సీటు సాధించాడు. గత మూడు నెలలుగా పీజీ క్వార్టర్స్‌లో నివసిస్తూ విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే, తనకు కుల రిజర్వేషన్ వల్లే సీటు వచ్చిందంటూ సీనియర్లు తరచూ అవమానిస్తూ, కావాలనే అధిక డ్యూటీలు వేస్తూ మానసికంగా వేధిస్తున్నారని సురేష్ నాయక్ తన తల్లి నాగమణికి పలుమార్లు చెప్పి బాధపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ విషయాన్ని తెలుసుకున్న నాగమణి సోదరుడు రవి, హాస్టల్ వద్దకు వెళ్లి సురేష్‌కు ధైర్యం చెప్పి, ర్యాగింగ్ చేస్తున్న వారిని కలిసి మాట్లాడతానని చెప్పాడు. అయితే, "నేనే చూసుకుంటానుడ మీరు రాకండి" అని సురేష్ నాయక్ చెప్పినట్లు సమాచారం.గురువారం ఉదయం సుమారు 7:30 గంటలకు డ్యూటీకి వెళు _న్నానని తల్లికి ఫోన్‌లో చెప్పిన సురేష్ నాయక్, 9 గంటలు అయినా గది తలుపు తెరవకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. ఈ క్రమంలో అతని స్నేహితురాలు అమూల్య గది వద్దకు వెళ్లి తలుపు తీసి చూడగా, సురేష్ నాయక్ అపస్మారక స్థితిలో పడివున్నాడు. అతని చుట్టూ నిద్ర మాత్రలు, చేతికి మత్తు ఇంజెక్షన్ గుర్తించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.తమ కుమారుడి మరణానికి సీనియర్ల వేధింపులే కారణమని ఆరోపిస్తూ, సురేష్ నాయక్ కుటుంబ సభ్యులు మార్చురీ వద్ద ఆందోళనకు దిగారు. నిందితులపై వెంటనే హత్యకేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.పీజీ పూర్తి చేసిన తర్వాత తండాలోని పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో చదువుకున్న తన కుమారుడు ఇలా అకాల మరణం చెందడంతో తల్లి నాగమణి మృతదేహం వద్ద విలపించిన దృశ్యాలు హృదయాలను కలచివేశాయి.ర్యాగింగ్ వంటి అమానుష చర్యలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. విద్యాసంస్థల్లో క్రమశిక్షణ, మానవత్వం పెంపొందించాల్సిన అవసరం ఉందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# వేసవిలో చలువనిచ్చే తాటి ముంజలు ఆరోగ్యానికి అమృతం

**తాటి ముంజలు (ఐస్ యాపిల్)**

**మన దునియా,హైదరాబాద్ బ్యూరో:ఏప్రిల్17**

తాటి ముంజలు తాటిచెట్ల కాయల నుండి లభిస్తాయి. ఇవి వేసవి దొరికే ముఖ్యమైన పండ్లలో ఒకటి. ఇవి చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా, నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని 'ఐస్ యాపిల్' అని కూడా అంటారు. వీటిని కన్నడలో 'తాటి నుంగు' అని.. తమిళంలో 'నుంగు' అని అంటారు. శరీరాన్ని చల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికీ ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. తాటి ముంజల్లో విటమిన్ బి7, విటమిన్ కె, సోలెబుల్ ఫైబర్, పొటాషియం, క్యాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, జింక్, ఐరన్‌లతో పాటు అనేక పోషకాలు కలవు..

తాటి ముంజలు –ఆరోగ్య ప్రయోజనాలు:

1.చలువ కోసం

ఈ పండులో తక్కువ మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీరానికి కావాల్సిన శక్తి ఉంటాయి.. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తుంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే!

2.నిర్జలీకరణం నుంచి ఉపశమనం

తాటి ముంజల్లో నీటిశాతం ఎక్కువ ఉండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా చేస్తాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతను తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి. వీటిల్లో ఉండే అధిక నీటిశాతం శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా చేసి శరీరానికి చలువని అందిస్తాయి. వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం. ఈ పండ్లు ఆకారంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది.

3.రక్త పోటును అదుపులో ఉంచును:

వీటిల్లో పొటాషియం సమృద్ధిగా ఉండడం వలన రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తుంది.

4.గర్భిణులకూ మంచిది

గర్భధారణ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలితంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి. గర్భిణులకు ఇవి ఎంతో మేలు చేస్తాయి.

5.బరువునూ తగ్గిస్తాయి

తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ, బి, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీరంలోని అధిక బరువుని తగ్గించేందుకు తాటి ముంజలు ఎంతో సహాయపడతాయి.

6.విషపదార్థాలు మాయం

తాటి ముంజలు తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. తాటి ముంజాల లో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విషపదార్థాలను తొలగిస్తుంది.

7.ఉదర సమస్యల నివారణ:

తాటి ముంజల్లో ఉండే పోషకాలు జీర్ణ సంబందిత సమస్యను తగ్గిస్తాయి. మలబద్దకం సమస్యను నివారించడంలో ముంజలు బాగా పనిచేస్తాయి వీటిని తినడం వలన తీసుకున్న ఆహారం సక్రమంగా జీర్ణమై గ్యాస్, ఎసిడిటి, కడుపు ఉబ్బరంగా ఉండే ఉదర సంబందిత సమస్యలు చాలా వరకు తగ్గిపోతాయి.

8.వాంతుల నివారణ:

వేసవిలో ఎండ కారణంగా వచ్చే వికారం, వాంతులను నివారిస్తుంది.

9.క్యాన్సర్ల నుంచి రక్షణ:

తాటి ముంజలు.. వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. కాబట్టి ఈ పండుని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి.. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది

10.అలసట దూరం చేయును.


వేసవిలో అలా కాసేపు బయటికి వెళ్లొస్తేనే అలసిపోతాం కదా! అంతేకాదు.. విపరీతమైన చెమట పోస్తుంది.. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది. ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని అందించి, అలసట నుంచి ఉపశమనం పొందడానికి ఒక సులువైన మార్గం తాటి ముంజల్ని తినడం..

11.చర్మ సంరక్షణ:

తాటి ముంజల్ని గుజ్జుగా చేసి ముఖానికి పైపూతలా వేసుకుంటే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఇది చర్మానికి కావల్సినంత తేమను అందించి వేసవి కాలంలో వచ్చే చెమటకాయల్ని నివారిస్తుంది. అలాగే ఎండ వేడిమి వల్ల ముఖంపై ఏర్పడే మచ్చలను తగ్గిస్తుంది.వేసవిలో వచ్చే చికెన్ పాక్స్‌ని నివారించి, శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. మొటిమలను తగ్గించడంలోనూ ముంజలు బాగా పనిచేస్తాయి.

పొట్టు తీయకుండా తినాలి

చాలామంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టువల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది.



# కమలాపూర్‌లో,సి పి ఆర్ అవగాహన సదస్సు

**ప్రాణాలను కాపాడే విధానంపై ప్రజలకు కీలక సూచనలు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



కమలాపూర్ మండలంలో శుక్రవారం పోలీస్ బృందం ఆధ్వర్యంలో (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్) పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రజలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విక్షిశారు,ఈ సందర్భంగా కమలాపూర్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుండె ఆగిపోవడం లేదా శ్వాస నిలిచిపోయిన అత్యవసర పరిస్థితుల్లో సి పి ఆర్,చేయడం ఎంత ముఖ్యమో వివరించారు. ఎవరికి చేయాలి, ఎంతసేపు చేయాలి, ఎలా చేయాలి అనే అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.సి పి ఆర్,చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి జీవించే అవకాశాలు పెరుగుతాయని, ఆసుపత్రికి తరలించే వరకు గుండె స్పందన కొనసాగుతుందని నిపుణులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్,నవీన్ , ఎస్ ఐ,మధు,గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే 108 అంబులెన్స్ సిబ్బంది ఈ ఎమ్ టీ,బాలు, పైలట్ తిరుపతి,(సి పి ఆర్,)విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి ప్రజలకు వివరించారు.108 అంబులెన్స్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు వరంగల్ ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, హన్మకొండ ఇంచార్జ్ మండ శ్రీనివాస్ సిబ్బందిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.(సి, పి,ఆర్) అవగాహనతో అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే అవకాశం పెరుగుతుంది వివరణ ఇచ్చారు

# హైదరాబాద్,తెలంగాణ భవన్ లో,హుజురాబాద్, బి ఆర్ ఎస్ (ఎమ్ ఎల్ ఏ )పాడి కౌశిక్ రెడ్డి, ఘాటు ఉద్ఘటన,

**ప్రజల ఆరోగ్యం తో అటలు వద్దు,**

**డంపింగ్ యార్డ్ నిర్ణయం పై తీవ్ర కండన, పాడి**

**బండి సంజయ్, ఈటెల రాజేందర్, సంఘటనపై, స్పందించకపోవడం, సరైనది కాదు, కౌశిక్ రెడ్డి,**


**మన దునియా, హుజురాబాద్ నియోజకవర్గం**




తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న డంపింగ్ యార్డ్ నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్‌లో నాలుగు జిల్లాల చెత్తను తరలించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్యగా ఆయన పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్ వల్ల గాలి, నీరు, భూమి కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, వ్యవసాయం నాశనం అవుతుందని ఆయన హెచ్చరించారు. తాగునీరు కలుషితం అవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.ప్రజల అభిప్రాయం తీసుకోకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం అన్యాయమని విమర్శించారు. హుజురాబాద్ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ఈ ప్రాజెక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.డంపింగ్ యార్డ్ విషయంలో రాజీ పడకపోతే తనపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరింపులు వస్తున్నాయని వెల్లడించారు.ప్రజల కోసం నా పోరాటం, అగదు ఎలాంటి ఒత్తిడికైనా లొంగను" అని స్పష్టం చేశారు.బండి సంజయ్, ఈటల రాజేందర్ ఈ అంశంపై స్పందించకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై మౌనం వహించడం సరైంది కాదని అన్నారు.డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఈ నెల 22న పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చి మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదన పూర్తిగా రద్దు అయ్యే వరకు తన పోరాటం ఆగదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తేల్చి చెప్పారు. హుజురాబాద్ డంపింగ్ యార్డ్ వివాదం రాజకీయంగా హీట్ పెంచుతోంది,ప్రజా ఉద్యమంగా మారే సూచనలు,

# తెలంగాణలో ప్లాస్టిక్ పూల నిషేధం?

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17**



తెలంగాణ ప్రభుత్వం సంచ లన నిర్ణయం తీసుకుంది. ప్లాస్టిక్ పూలపై నిషేధం అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ ఉత్త ర్వులు జారీ చేసింది. ఇక నుంచి రాష్ట్రంలోని ప్రభు త్వ మార్కెట్లలో ప్లాస్టిక్ పూలను విక్రయించకూడ దని, ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకుంటామం టూ హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రైతు బజార్లు, ప్రభుత్వ మార్కెట్లలో ఈ నిషేధం అమల్లోకి తెచ్చింది. ఒకవేళ ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ కూడా రద్దు చేస్తామంటూ ప్రకటించింది. సహజ పూలను, వాటి ఉత్పత్తులను మాత్రమే రైతు బజార్లు, మార్కెట్లలో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇచ్చింది.ప్రభుత్వ రైతు బజార్లు, మార్కెట్లలో ప్లాస్టిక్ పూలను ఎక్కువగా అమ్ముతున్నట్లు ఫిర్యాదు వచ్చాయి. సహజ పూలను కాకుండా ప్లాస్టిక్ పూల అమ్మకాలు ఎక్కు వగా జరుగుతున్నాయి. అయితే ప్లాస్టిక్ పూల వల్ల సహజ పూల విక్రయాలు జరగడం లేదు. దీని వల్ల తమకు నష్టం జరుగుతోం దని పూల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## చంద్రుపట్ల పాఠశాల అభివృద్ధి లో మేము సైతం అంటున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శి శృతి సర్పంచ్ సంధ్యారాణి

**మన దునియా ,వాజేడు ,ఏప్రిల్ 17**




చంద్రుపట్ల పాఠశాల అభివృద్ధిలో మేము సైతం అంటూ గ్రామ కార్యదర్శి 17-04 -2026 శుక్రవారం రోజున 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి శృతి మరియు సర్పంచ్ అనుముల సంధ్యారాణి గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఎంపియుపిఎస్ చంద్రుపట్ల ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి శృతి పాఠశాల పరిసరాలను పర్యవేక్షించడం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ తో కొద్దిసేపు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు ప్రస్తావించిన మేరకు డ్రింకింగ్ వాటర్ ట్యాంక్ కి అదనంగా మరొక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని మరియు ఉన్నతాధికారుల అనుమతి ఇచ్చినట్లయితే శిథిలా వ్యవస్థలో ఉన్న వంటగది ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద తగిన మరమ్మతులు నిర్వహించి వాడుకలోనికి తీసుకొని వస్తామని మా పరిధికి లోబడి పాఠశాలలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ తరుపున మా వంతుగా ఎప్పటికీ సహకారం ఇవ్వడం జరుగుతుంది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కార్యదర్శికి మరియు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి ఏం నజీబాబా కారోబార్ గణపతి రావు దుర్గం న వీన్ సమ్మక్క నగేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ముమ్మిడివరంలో గ్రామసభలో మిషన్ భగీరథ నీళ్ల గురించి అవగాహన సదస్సు

**ఏప్రిల్ 17. మన దునియా / సంగెం**

ముమ్మిడివరం గ్రామపంచాయతీలో హర్ ఘర్ జల్ మరియు జల ఆర్పన్ గ్రామ సభ నిర్వహించనైనది ఇట్టి గ్రామసభలో మిషన్ భగీరథ నీళ్ల గురించి పూర్తిస్థాయి లో వివరించి అవి ఎలా,ఎక్కడ నుంచి వస్తున్నాయి, వాటి యొక్క శుద్ధికరణ గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.మిషన్ భగీరథ నీళ్లు ,బోరు నీళ్లు, బోరింగ్ నీళ్లను గ్రామసభ సమక్షంలో ప్రాక్టికల్ గా టెస్టులు చేయించి ప్రజలకు మిషన్ భగీరథ యొక్క వాటర్ యొక్క స్వచ్ఛతను తెలియజేయునది ఇట్టి గ్రామసభలో సర్పంచ్ నాల్లం వీరస్వామి ,ఉపసర్పంచ్ పాముసూరి అమృత,పాలకవర్గ సభ్యులు,లక్క రమ,కాగితాల సాంబయ్య మరియు ముఖ్య అతిథిగా మిషన్ భగీరథ డిఈ సార్, ఎఇ సార్,పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అజాగ్రత్త ఒకరి శాపం.. భర్త కఠినత్వం ఆమెకు నరకం!

**మన దునియా,కళ్యాణదుర్గం:ఏప్రిల్ 17**



కళ్యాణదుర్గంలో విషాదం: బంగారం పోయిందని భార్యను నడిరోడ్డుపై నిలబెట్టిన భర్త! ఒక్క చిన్న పొరపాటు.. ఆ పై విధి ఆడిన వింత నాటకం ఒక మహిళ జీవితాన్ని తలకిందులు చేసింది. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కరిష్మా కథ వింటే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు.ఏం జరిగింది? తన తల్లితో కలిసి శుభకార్యానికి వెళ్తుండగా, ప్రయాణంలో 15 తులాల బంగారు ఆభరణాలు ఉన్న పెట్టె పోయింది.ఇంటికి వెళ్తే ఓదార్చాల్సిన భర్త, "బంగారం తిరిగి తెస్తేనే ఇంట్లోకి రానిస్తా" అని కఠినమైన షరతు పెట్టాడు.

దిక్కుతోచని స్థితిలో బాధితురాలు:


పోలీసుల నిరాకరణ: 15 తులాల బంగారం పోతే, బిల్లులు లేవని కేవలం 3 తులాలకే కేసు నమోదు చేస్తామనడం ఆమెను మరింత కృంగదీసింది.కన్నవారి మౌనం: అటు భర్త గెంటేశాడు, ఇటు కన్నవారు కూడా అండగా నిలబడలేదు.పసికందుతో పోరాటం: 3 నెలల చిన్నారితో చలిలో, ఎండలో భర్త ఇంటి ముందే భైఠాయించిన కరిష్మా దీనస్థితి చూసి స్థానికులు కన్నీరు పెడుతున్నారు.

ప్రశ్నార్థకమైన మానవత్వం?

బంగారం ముందా? ప్రాణం ముందా? భార్య అంటే కేవలం నగలు తెచ్చే యంత్రమా? ఒక మహిళకు కష్టం వస్తే అండగా ఉండాల్సిన కుటుంబమే ఆమెను రోడ్డుపై పడేయడం ఎంతవరకు సమంజసం?"వస్తువు పోతే మళ్ళీ సంపాదించుకోవచ్చు.. కానీ మనిషిని, మమకారాన్ని కోల్పోతే తిరిగి రావు."ఈ పోస్ట్‌ను షేర్ చేయండి.. బాధితురాలికి న్యాయం జరగాలని కోరుకుందా

## రూ.2లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఎక్సైజ్ సీఐ!

**మన దునియా,కామారెడ్డి జిల్లా: ఏప్రిల్ 17**



కామారెడ్డి జిల్లాలో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు.కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ కార్యాలయంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ, బాధితు డి నుంచి రూ. 2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఒక గ్రామంలో ఉన్న కల్లు దుకాణం మరో గ్రామానికి తరలించేందుకు గాను ప్రతిఫలంగా ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సీఐ ఇంటిపై దాడి చేసి పట్టుకున్నారు. అదేవిధంగా అతని వద్ద అదనంగా లభించిన రూ. 45,670లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు వివరించారు. సీఐపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

# శ్రీవాణి నిధులతో 5000 ఆలయాలు.. రెండేళ్లలో పూర్తికి ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశం

- ఆలయాల్లో తిరుమల తరహాలో అన్నప్రసాద వితరణ చేయాలన్న సీఎం
- దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ వినియోగించాలని ఆదేశం
- రాష్ట్రంలోని 22 ప్రముఖ దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు రూపొందించాలని సూచన
- దేవాలయాల సమీప ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న సీఎం

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:ఏప్రిల్ 17**



రాష్ట్రవ్యాప్తంగా శ్రీవాణి నిధుల వినియోగంతో 5 వేల దేవాలయాలను రాబోయే రెండేళ్లలో పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ ఆలయాల నిర్మాణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో దేవాదాయ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." శ్రీవాణి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు నిర్మించాలని గతంలోనే నిర్ణయించాం. ఈ ఆలయాల నిర్మాణ బాధ్యత జిల్లా యంత్రాంగానికి అప్పగించాలని ఆలోచన చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గంలో 25-30 వరకూ ఆలయాలను నిర్మించే అవకాశం ఉంటుంది. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఆలయాల నిర్మాణాన్ని చేపట్టాలి. వారి నుంచి ప్రతిపాదనలు తీసుకుని నిర్మాణం చేపట్టండి. ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు రకాల డిజైన్లతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించాలి. వీటి నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ దేవాలయానికీ ప్రహరీ నిర్మాణం చేపట్టాలి. "అని సీఎం స్పష్టం చేశారు.

పవిత్రతతో పాటు పారిశుద్ధ్యమూ ముఖ్యం

"రాష్ట్రంలోని 22 ప్రముఖ దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు రూపొందించాలి. ఇప్పటి వరకు సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, పెనుగంచిప్రోలు, శ్రీకాళహస్తి, కాణిపాకం దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన దేవాలయాలకు కూడా మాస్టర్ ప్లాన్‌లను త్వరితగతిన రూపొందించాలి. ఈ మాస్టర్ ప్లాన్ ల ద్వారా భక్తులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, నివాస సౌకర్యాలు, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. దేవాలయాల్లో పవిత్రతో పాటు పారిశుధ్యానికి ప్రాధాన్యమివ్వాలి. దేవుణ్ణి దర్శించుకోవడానికి వచ్చే భక్తులు భక్తి భావంతో దర్శనం చేసుకునే వాతావరణం ఉండేలా చేయడంతో పాటు.. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే భక్తులు సంతృప్తితో తిరిగి వెళ్తారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తుల సందర్శన పెద్ద ఎత్తున పెరుగుతోంది. ప్రధాన దేవాలయాల్లో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. 2025-26 సంవత్సరంలో శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయాల్లో 1.20 కోట్లకు పైగా భక్తులు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో 83.88 లక్షలు, సింహాచలంలో 65.48 లక్షలు, అన్నవరంలో 57.87 లక్షలు, ద్వారకా తిరుమలను 55.15 లక్షల మంది భక్తులు సందర్శించారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపైనే ఉంది. భక్తులకు తాగు నీటి సౌకర్యం మొదలుకుని అన్నదానం వరకు అన్ని రకాల సేవలను అందించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

తిరుమల తరహాలో అన్న ప్రసాద వితరణ చేపట్టాలి

"రాష్ట్రంలోని 111 దేవాలయాల్లో అన్న ప్రసాదాన్ని అందిస్తుంటే... 65 దేవాలయాల్లో నిత్యాన్నదానం అందిస్తున్నాం. తిరుమల తరహాలోనే ఇతర దేవాలయాల్లోనూ అన్న ప్రసాదం అందించాలి. ప్రస్తుతం రాష్ట్రంలోని దేవాలయాల్లో రోజుకు సుమారు 80 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం అందుతోంది. దీని కోసం ఏడాదికి రూ. 157.85 కోట్లు వ్యయం అవుతోంది. ఆయా దేవాలయాల్లో పాకశాలల్లో పని చేసే వారికి శిక్షణ ఇప్పించాలి. దేవాలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. నిర్దిష్టమైన గడువులోగా సీజీఎఫ్ నిధులతో చేపట్టే దేవాలయాల నిర్మాణాలను పూర్తి చేయాలి. అన్ని ప్రధాన ఆలయాల్లో వాట్సాప్ ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. అన్ని రకాల సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి. అన్ని ఆలయాలకూ ప్రత్యేక వెబ్‌సైట్లు రూపొందించాలి. సమగ్ర వివరాలతో డ్యాష్‌బోర్డ్ కూడా అందుబాటులోకి తీసుకురావాలి. ఆగమ సలహా మండలి, ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, స్టాండింగ్ కౌన్సిల్ నియామకాన్ని త్వరితగతిన చేపట్టండి. ఇంకా పెండింగులో ఉన్న దేవాలయాల పాలక మండళ్లను వెంటనే నియమించాలి."అని సీఎం సూచించారు.

దేవాలయాల సమీప ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

"ఆధ్యాత్మిక టూరిజం ప్రమోట్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అన్ని దేవాలయాల వద్ద వసతి సౌకర్యాలు మెరుగవ్వాలి. ప్రముఖ దేవాలయాలు ఉన్న ప్రాంతాలన్నీ అభివృద్ధి జరిగేలా చూడాలి. దీని కోసం టెంపుల్ టౌన్ డెవలప్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలి. భక్తుల రద్దీ నియంత్రణ విషయంలో టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయండి. కేవలం భద్రత ఆధారంగా కాకుండా సంప్రదాయం ప్రకారం దేవాలయాల్లో నిబంధనలు ఉండాలి. దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగించాలి. దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. ఈవోలు బదిలీపై వెళ్లే సమయంలో కొత్తగా వచ్చే అధికారులకు ముఖ్యమైన వివరాలను అందించి వెళ్లాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి







**ఏప్రిల్ 17. మన దునియా/సంగెం**

టిజిఇజెఎసి తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్, గెజిటెడ్ ఆఫీసర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు జూన్ 2 , 2026 లోగా పిఆర్సి అమలు చేయాలి.

పెండింగ్ బిల్లులను 2 విడతల్లో చెల్లించాలి

మే 1 నుండి హెల్త్ కార్డు అమలు చేయాలి

సిపిఎస్ రద్దు చేసి, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలి. తదితర సమస్యల పరిష్కారం కోసం 17- 4 -2026 న సంగెశీ మండల కేంద్రాలో మధ్యాహ్నా భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. తదుపరి ఎం.ఆర్.ఓ . రాజ్ కుమార్.కి మెమోరాండం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిజిఇజెఎసి నాయకులు మండల విద్యాశాఖదికారి సముద్రాల నర్సింహా చార్యులు, యుటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాను ప్రసాద్,పిఆర్టియుటిఎస్ సంగెశీ మండల అధ్యక్షులు గజ్జెల విజయ్ కుమార్, ప్రధానకార్యదర్శి బరిగెల కాంతారావు, యుటిఎఫ్ సంగెశీ మండల అధ్యక్షులు ఎన్. కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి పి. శివ ప్రసాద్, డిటిఎఫ్ నాయకులు ఏం. శ్యామ్ సుందర్, కె. శ్రీనివాస్, ఎస్టియు నాయకులు, రమేష్,సాంబామూర్తి,టిఆర్ఈఎన్జిఎ రాష్ట్ర అధ్యక్షులు కొడిమల్ల రవి,ఆర్ యుపిపి నాయకులు బి.వినోద,రవీందర్,పిఆర్టియుటి ఎస్ రాష్ట్రా అసోసియేట్ అధ్యక్షులు నర్సింహా స్వామి,నారాయణ శాస్త్రి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.రాజేందర్,ఎంపీడిఒ,ఆఫీస్ సిబ్బంది, సిఆర్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధోనికెల శ్రీధర్ మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# హైదరాబాద్ వాసులకు మరో ఫ్లైఓవర్!



మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17

హైదరాబాదు నగర అభి వృద్ధిలో మరో కీలక అడు గు పడింది,మహా నగర ప్రజలకు మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది, ఈరోజు శుక్రవారం శాస్త్రి పురం ఫ్లై ఓవర్ రైల్వే బ్రిడ్జిని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవ ర్ నిర్మాణానికి జిహెచ్ఎంసి 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది...నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీతో ట్రాఫిక్ కూడా విప రీతంగా పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య లను పరిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడూ చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్- ఫలక్‌నుమా- శివరాంపల్లిరైల్వే లైన్‌లోని లెవల్ క్రాసింగ్ నంబర్ 7 వద్ద ఈ భారీ ఫ్లైవోర్ నిర్మాణాన్ని చేపట్టింది. సుమారు రూ. 71 కోట్ల వ్యయంతో 490 మీటర్ల పొడవు,16.60 మీటర్ల వెడల్పుతో రెండు వైపులా రెండేసి లేన్లతో ఈ ఫ్లైవోర్‌ను నిర్మించారు. శాస్త్రిపురం రోడ్డులో ఉన్న ఈ ఫ్లైఓవర్ మైలార్‌దేవ్ పల్లిని ఫలక్‌నుమా ఆర్టీసీ బస్ డిపోతో కలుపుతుంది.ఈ ఫ్లైఓవర్ అందుబాటు లోకి రావడం వల్ల పాత బస్తీ, పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది.దీంతో మైలార్‌దేవ్‌పల్లి వట్టేపల్లి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణ సమయం దాదాపు 30 నిమిషాలు తగ్గుతుంది. అలాగే గతంలో మాదిరి రైల్వే క్రాసింగ్ వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వాహనదారులకు విముక్తి లభిస్తుంది. దీంతో ఇకపై ఎలాంటి అడ్డంకులు లేకుండా వాహనదారులకు సాఫీగా రాకపోకలు సాగించవచ్చు. అంతేకాదు ఎలాంటి ట్రాఫిక్ లేకుండా ప్రయాణం సాఫీగా సాగడంతో పెట్రోల్ వినియోగం తగ్గడమే కాకుండా, వాయు, శబ్ద కాలుష్యం కూడా తగ్గు తుంది. కాబట్టి ఈ ఫ్లైఓవర్ ఓల్డ్ సిటీ వాసులకు ఎంతో ఉపశమనాన్ని కలింగించ నుంది. అలాగే ఇది సమీప ప్రాంతాల ఆర్థిక ఆభివృద్ధికి కూడా తోల్పడుతుంది.

# నేడు లోక్ సభలో మూడు కీలక బిల్లులకు ఓటింగ్!



**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 17**

పార్లమెంటులో ఈరోజు చారిత్రాత్మిక ఓటింగ్ జరగనుంది, శుక్రవారం సాయంత్రం 4 గంటలకు డీలిమిటేషన్,బిల్లు,నారీ శక్తి వంధన,బిల్లు, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, ఈ మూడు కీలక బిల్లులపై నేడు ఓటింగ్ జరగనుంది... భారత పార్లమెంటు వేదిక గా మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ సంగ్రామం మొదలైంది. దేశ ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా రిజర్వే షన్లతో పాటు నియోజకవ ర్గాల పునర్విభజన డిలిమిటేషన్, ఎన్నికల సంస్కరణల వంటి అంశా లపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రెండో రోజు వాతావరణం వేడెక్కింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ రాజ్యాంగ 131వ సవరణ బిల్లు, 2026ను, డిలిమిటేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును సభ ముందుంచారు. మహిళలకు చట్టసభ ల్లో ప్రాతినిధ్యం కల్పించడం వారి హక్కు అని, ఇది ఎవరి పైన చేస్తున్న దయ కాదని ప్రధాని మోదీ కుండ బద్దలు కొట్టారు. అయితే, ఈ బిల్లును నియోజక వర్గాల పునర్విభజనతో ముడిపెట్టడంపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్,మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, కానీ ప్రభుత్వం దీనిని రాజ కీయ లబ్ధి కోసం వాడుకుం టోందని ఆరోపించారు. సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుల గణన అంశాన్ని లేవ నెత్తగా, జనాభా లెక్కల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభ మైందని, కులాల వారీగా కూడా లెక్కింపు జరుగు తుందని అమిత్ షా సమాధానమిచ్చారు. సుమారు 18 గంటల పాటు.... సాగి న సుదీర్ఘ చర్చల తర్వాత బిల్లు భవితవ్యం ఇప్పుడు ఓటింగ్ పై ఆధారపడి ఉంది.రాజ్యాంగ సవరణ బిల్లు నెగ్గాలంటే లోక్‌సభలో హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతుల మెజారిటీ కనీసం 360 ఓట్లు అవసరం. ప్రస్తుతం ఎన్డీయే కూటమి బలం 293 మాత్రమే. ఇందులో బీజేపీకి 240 స్థానాలు ఉండగా, మిత్రపక్షాలవి 53 ఉన్నాయి. అంటే మేజిక్ ఫిగర్ 360 కి మరో 67 ఓట్లు అవసరం. విపక్ష ఇండియా కూటమి బలం 241 వద్ద ఉంది. అంటే విపక్షాలు ఏకమైతే బిల్లును అడ్డుకునే అవకాశం ఉంది. ఏడుగురు స్వతంత్ర సభ్యుల నిర్ణయం కూడా ఇక్కడ కీలకం కానుంది.కేవలం పార్లమెంటులో బిల్లు పాస్ అయితే సరి పోదు, దీనికి సగం కంటే ఎక్కువ రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం కూడా కావాలి. ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్రాలకు భరోసా ఇస్తున్నప్పటికీ, డిలిమిటేషన్ తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయన్న నిబంధన ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఏప్రిల్ 16న ప్రవేశపెట్టిన ఈ మూడు బిల్లులు భారత రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయా? లేదా? అనేది మరికొద్ది గంటల్లో తేలనుంది

## పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ క్రాంతి కుమార్ సమక్షంలో క్షయరహిత గ్రామపంచాయతీ చంద్రపట్లను చేయాలని అన్నారు





**మన దునియా ,వాజేడు ,ఏప్రిల్ 17**

ఈరోజు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ క్రాంతి కుమార్ గారి సమక్షంలో చెందుపట్ల గ్రామంలో క్షయవ్యాధి లక్షణాలున్న 20 మంది అనుమానితుల దగ్గర నుంచి నమూనాలు సేకరించడం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ క్షయ వ్యాధి రహిత పంచాయితీగా చంద్రుపట్ల గ్రామపంచాయతీ ఉండాలని రెండు వారాలకు మించి దగ్గు చాతిలో నొప్పి బరువు తగ్గిపోవడం ఆకలి మందగించడం రోజు సాయంత్రం పూట జ్వరం రావడం పై లక్షణాలున్న ప్రతి ఒక్కరూ నమూనాలు ఇవ్వాలని తెలియజేశారు పెద్ద గొల్లగూడెం నందు జరుగుతున్న హెచ్ పి వి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు హెచ్ పి వి టీకా యొక్క ప్రాముఖ్యత గురించి గర్భాశయం ద్వారా క్యాన్సర్ రాకుండా ఉండడంతో పాటు ఇతర క్యాన్సర్లు రాకుండా ఈ టీకా వల్ల నివారించ తెలియజేశారు 14 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఈ టీకా వేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ కాంతి కుమార్ డాక్టర్ తరుణ్ వేణు గోపాలకృష్ణ ఐ టి డి ఏ ఎన్ హెచ్ ఎం ఏపీవో మహేందర్ చంద్రుపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ సంధ్యారాణి పంచాయతీ కార్యదర్శి శృతి ఏ జి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు బుచ్చిబాబు రోజా ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో హైడ్రోపోనిక్ గంజాయి పట్టివేత!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17**



హైదరాబాద్ శంషాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టులో గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టయింది, థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి ఈరోజు తెల్లవారుజామున హైదరాబాద్ వచ్చిన ఓ మహిళ ప్రయాణికురాలు నుంచి మూడు కిలోల గంజాయిని పట్టుకున్నారు కస్టమ్స్ అధికారులు రాజీవ్ గాంధీ అంతర్జాతీ య విమానాశ్రయం కేంద్రం గా జరుగుతున్న డ్రగ్స్ రవాణాకు కస్టమ్స్ అధికారులు చెక్ పెట్టారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం ఉదయం థాయ్ ఎయిర్ వేస్ విమానంలో బ్యాంకాక్ నుంచి హైదరా బాద్ వచ్చిన మహిళ ప్రవర్తన అనుమానాస్ప దంగా ఉండటంతో కస్టమ్స్ అధికారులు ఆమెను అదు పులోకి తీసుకున్నారు. ఆమె లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, అందులో దాచి ఉంచిన డ్రగ్స్ బయటపడ్డాయి.స్వాధీనం చేసుకున్నది సాధారణ గంజాయి కాదని, అధిక మత్తునిచ్చే హైడ్రోపోనిక్ గంజాయి అని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి భారీ ధర ఉంటుంద ని చెప్పారు. పట్టుబడిన మహిళను అరెస్ట్ చేసి, రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఆమె కేవలం కొరియరా? లేక అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాతో సంబంధాలున్నా యా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు.నగరంలో ఎవరికి ఈ డ్రగ్స్ డెలివరీ చేసేందుకు ఆమె వచ్చిందనే వివరాలు రాబ ట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల బ్యాంకాక్, దుబాయ్ వంటి ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ అక్రమ రవాణా పెరిగిన నేపథ్యంలో, శంషా బాద్ విమానాశ్రయంలో నిఘాను మరింత పటిష్ఠం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## అనకాపల్లి జిల్లాల్లో భూకంపం!

**మన దునియా,అమరావతి:ఏప్రిల్ 17**




ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పరిస రాల ప్రాంతాల్లో స్వల్ప భూకంపం సంభవించింది, అర్ధరాత్రి 12: 30 గంటల సమయంలో కొన్ని సెకన్లు పాటు... భూమి కంపించిందని, స్థానికులు చెబుతు న్నారు. ఎలమంచిలి పట్ట ణంతో పాటు.. మండలం లోని పలు గ్రామాల్లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రాంబిల్లి మండలం పరిసర ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12:30 గంటల సమయం లో ఈ ప్రకంపనలు సంభ వించాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 3.7గా నమోదైనట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించా రు. నిద్రలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఇప్పటివరకు ఎటువంటి ఆస్తి నష్టం లేదా ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. స్థానిక అధికారులు మరియు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందాలు ప్రకంపనలకు గల కారణా లను విశ్లేషిస్తున్నాయి. ఇలాంటి తక్కువ తీవ్రత గల ప్రకంపనలు సాధా రణంగా ఆందోళన చెందా ల్సిన విషయం కాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## అక్రమ రేషన్ బియ్యం తరలింపులో విద్యార్థి సంఘం నేత

**ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ పై కేసు నమోదు..**

**ఆకాష్ నాయక్ పేర ఉన్న బులెరో వాహనంలో 25 క్వింటాళ్ల "రేషన్ బియ్యం" పట్టివేత**

**ఆకాష్ సోదరుడు సంతోష్ చేత నిర్వాకం**

**ఇతర రాష్ట్రాలకు రేషన్ తరలిస్తున్న వైనం**



**మన దునియా,జిల్లేడు చౌదరిగూడెం:ఏప్రిల్:17**

విద్యార్థులకు సన్న బియ్యం సక్రమంగా అందడం లేదని.. నూకలు వస్తున్నాయని అరిచి గోల చేసే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పై అక్రమ రేషన్ బియ్యం తరలింపు కేసు నమోదయింది. తన పేరున ఉన్న బొలెరో వాహనాన్ని అతని సోదరుడు వాడుతున్నట్లు గుర్తించిన ఎస్వోటీ పోలీసులు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేయడంతో పాటు వారిపై కేసు నమోదు చేసిన సంఘటన జిల్లేడు చౌదరిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పేరిట ఉన్న బొలెరో వాహనం నంబర్ టీజీ 07వి 4847 లో డ్రైవర్ పాత్లావత్ సంతోష్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు గ్రామస్తుల వద్ద కొనుగోలు చేసి వాటిని మహారాష్ట్రలు విక్రయించేందుకు తరలిస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు. 40 కేజీల రేషన్ బియ్యం 56 సంచులు మొత్తం ఇసోటి పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు. అదేవిధంగా వీటికి సంబంధించి ఎలాంటి అనుమతులైన ఉన్నాయని పోలీసులు ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో పోలీసులు ఈ అక్రమ బియ్యాన్ని వెంటనే సిస్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. బొలెరో గూడ్స్ వాహనం డ్రైవర్ సంతోష్ ఆకాష్ నాయక్ కు



సోదరుడు. అయితే విద్యార్థి సంఘం నాయకుడు ఆకాష్ నాయక్ ఈ అక్రమ రేషన్ బియ్యం రవాణా తరలింపు కేసులో చిక్కుకోవడంతో సంచలనం రేకర్తిస్తుంది. విద్యార్థుల హక్కుల కోసం, ఇతర ప్రజాప్రయోజనాల కోసం పోరాడే ఆకాష్ నాయక్ ఇలా రేషన్ బియ్యం అక్రమంగా తరలించే కేసులో బుక్ కావడంతో సంచలనం సృష్టిస్తోంది. పోలీసులు ఈ వ్యవహారం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటినుండి తరలిస్తున్నారు దీని వెనుక ఎవరెవరు ఉన్నారు అనేక కారణాలతో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# పార్లమెంట్‌లో టీబీజేపీ ఎంపీల మౌనానికి కారణమేంటి: వేముల వీరేశం

మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 17




పార్లమెంట్‌లో తెలంగాణ పట్ల బీజేపీ విషం చిమ్మిందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ ప్రధాని నరేంద్ర మోదీ చాలాసార్లు మాట్లాడారని గుర్తు చేశారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దారుణంగా తెలంగాణ విభజనను అవమానిస్తుంటే టీబీజేపీ ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి కాబట్టే ఆయన మాట్లాడరని విమర్శిస్తూ.. మిగతా తెలంగాణ ఎంపీలకు ఏమైంది? ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.ఎంపీ తేజస్వి సూర్య మాటలు తెలంగాణనే కాదు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులని అవమానిచ్చినట్లుగా ఉన్నాయని వీరేశం అన్నారు. బీజేపీ సిద్ధాంతం ఇదేనా రాష్ట్ర బీజేపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే బీజేపీ పార్టీ లైన్ అయితే నెక్స్ట్ వచ్చే ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎంపీ తేజస్వి స్వతహాగా మాట్లాడలేదని.. ఆయన స్వతహాగా మాట్లాడితే బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండరని అన్నారు. బీజేపీ నాయకులు కావాలనే తెలంగాణ రాష్ట్రంపై విమర్శలు చేయించారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం కోరారు..

## శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర:ప్రొ కోదండ రాం

మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 17



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండ రాం తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగం చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షలను బీజేపీ సీనియర్ నేతలు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ అర్థం చేసుకున్నారని చెప్పారు. తేజస్వీ సూర్యని బీజేపీ నేతలు వెనకేసుకు రావడం బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగానే తెలంగాణ ఏర్పాటైందని చెప్పారు. పదే పదే తెలంగాణను కించ పరచడం పద్ధతి కాదంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ప్రొ. కోదండ రాం విలేకర్లతో మాట్లాడుతూ.. ఏ మాత్రం సందర్భం లేకుండా తెలంగాణ ఏర్పాటుపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ తేజస్వీ సూర్యపై మండిపడ్డారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం రాష్ట్రాల కూర్పు జరుగుతుందని వివరించారు. ఏ మాత్రం అవగాహన లేకుండా బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులకు తెలంగాణ ఏర్పాటుకు ముడి పెడుతూ తేజస్వీ సూర్య విమర్శలు చేశారని విమర్శించారు. బీజేపీ ఎంపీ మాట్లాడుతుంటే.. కేంద్ర మంత్రులు కూడా ఆయన్ని నిలువరించక పోవడం బాధాకరమన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సంబంధించిన బిల్లుకు బీజేపీ నేతలు సుష్మా స్వరాజ్, వెంకయ్య నాయుడు మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ విషయం అర్థం చేసుకోకుండా.. తేజస్వీ సూర్య మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణను విమర్శించే విధంగా తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఖండించక పోవడం శోచనీయమని పేర్కొన్నారు. తేజస్వీ సూర్య వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అతడిపై చర్యలు తీసుకోవాలని బీజేపీలోని సీనియర్లకు స్పష్టం చేశారు. డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందితే.. రాష్ట్రాలకు సంబంధించిన సీట్లను జనాభా ప్రాతిపదికన కేటాయిస్తారని ప్రొ. కోదండ రాం తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారమా?.. 2026 జనాభా లెక్కల ప్రకారమా? ఈ డీలిమిటేషన్ చేస్తుంది అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తరాది, దక్షిణాది మధ్య అసమతుల్యత, తారతమ్యాలు ఈ డీలిమిటేషన్ చూపిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాలకు అర్థవంతమైన భాగస్వామ్యం ఉండాలని.. లేకంటే గొడ్డలి పోట్టు లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాలను మర్చిపోయి డీలిమిటేషన్ బిల్లు తీసుకురావడం బాధాకరమన్నారు. డీలిమిటేషన్, సీట్ల ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీట్ల పెంచుకుని శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ బలంగా ఉన్న రాష్ట్రాల్లో సీట్లు పెంచుకుని.. ఆధిపత్యాన్ని పెంచుకోవాలని చూస్తోందని ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్స్ బిల్లును కేంద్రం తొక్కి పెట్టిందని గుర్తు చేశారు. మే12వ తేదీన తెలంగాణ జన సమితి ప్లీనరీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్లీనరీ వేదికగా తమ భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ పోస్టర్స్‌ను ప్రొ. కోదండ రాం ఆవిష్కరించారు..

## ఎంపీ తేజస్వి సూర్యపై పోలీసులకు ఫిర్యాదు..

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17

లోక్‌సభ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో తేజస్వి సూర్య చిక్కుల్లో పడ్డారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయనపై ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదులో ఏముందంటే..?

ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఫిర్యాదు నమోదైంది. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన ప్రక్రియను పాకిస్థాన్ ఏర్పాటుతో లేదా దేశ విభజనతో పోల్చడం అత్యంత హేయమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. వందలాది మంది బలిదానాలు, దశాబ్దాల పోరాటం తర్వాత సిద్ధించిన తెలంగాణను ఇలా అవమానించడం రాష్ట్ర ప్రజల భావాలను గాయపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు వేదికగా ఓ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, ఓ రాష్ట్రం పట్ల ఇంతటి వివక్షతో మాట్లాడటం సరికాదని విమర్శించారు.



చట్టపరమైన చర్యలకు డిమాండ్..

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్యపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పోలీసులను కోరారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఓ చారిత్రక ఘట్టాన్ని తక్కువ చేసి చూపడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. 'తెలంగాణ అంటే పోరాటాల గడ్డ' అని.. అలాంటి పవిత్రమైన ఉద్యమ ఫలితాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం తేజస్వి సూర్య అజ్ఞానానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఆయన వెంటనే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో కూడా ఎంపీ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు..

## ఉప్పల్ మెట్రో స్టేషన్ కు బాంబు బెదిరింపు!

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17



హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మెట్రో స్టేషన్ లో బాంబు ఉన్నట్లు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి బెదిరించా డు, మెట్రో స్టేషన్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ ఘటన భాగ్యనగరంలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన బెదిరింపు కాల్‌తో పోలీసులు, మెట్రో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఈ విషయం తెలిసి ప్రయాణి కులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళ ఉప్పల్ మెట్రో స్టేషన్ లో వేలాది మంది ప్రయాణి కులతో కిటకిటలాడుతుం టుంది. ఈ క్రమంలోనే పోలీసు కంట్రోల్ రూంకు ఓ అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఉప్పల్ మెట్రో స్టేషన్ ఆవరణలో బాంబు పెట్టామని, అది కాసేపట్లో పేలిపోతుందని ఆగంత కుడు బెదిరించాడు. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయ కుండా మెట్రో సెక్యూరిటీ విభాగం ఉప్పల్ పోలీసు లకు సమాచారం ఇచ్చిన వెంటనే రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు స్టేషన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.బెదిరింపు కాల్ వచ్చిన వెంటనే బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ స్టేషన్‌కు చేరుకున్నాయి. స్టేషన్ లోపల ఉన్న డస్ట్ బిన్లు, పార్కింగ్ ఏరియా, టికెట్ కౌంటర్ల వద్ద నిశితంగా తనిఖీలు చేపట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా, స్టేషన్లో ఉన్న ప్రయాణికు లను వెంటనే బయటకు పంపించివేశారు. కాసేపు మెట్రో రైళ్ల రాకపో కలను కూడా నిలిపి వేసినట్లు సమాచారం. అనుమానాస్పద బ్యాగులు లేదా వస్తువుల కోసం ప్రతి అంగుళాన్ని పోలీసులు తనిఖీ చేశారు.

## తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి రేవంత్ రెడ్డి: కేంద్ర మంత్రి బండి సంజయ్

మన దునియా,న్యూఢిల్లీ,ఏప్రిల్ 17




తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు.కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు..

## తేజస్వి అంశంపై పొన్నం ప్రభాకర్ లేఖ.. డీజీపీ స్పందన ఇదే

మన దునియా,కరీంనగర్,ఏప్రిల్ 17

తెలంగాణ విభజనపై పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఎంపీపై మండిపడ్డ మంత్రి పొన్నం**

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

**ఎంపీ తేజస్వి ఏమన్నారంటే**




పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్- పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । శనివారం । 18 । 2026



# టేకులగూడెం గ్రామపంచాయతీలో ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో పేరూరు ఎస్సై హరికృష్ణ వారి సిబ్బందితో గోల్డెన్ అవర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు










**మన దునియా, వాజేడు, ఏప్రిల్ 17**

ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామపంచాయతీ లోని గ్రామ సెంటర్ లో పేరూరు పోలీస్ వారు మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ సేడం బాలకృష్ణ ప్రజలు అందరితో ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా యాక్సిడెంట్ జరిగినప్పుడు పక్కన ఉన్నవారు తక్షణమే స్పందించి మాకెందుకులే అనుకోకుండా అతి తొందరగా 108 గాని ఇన్ఫర్మేషన్ చేసి హాస్పటల్ కు చేర్పించాలని కోరినారు అదేవిధంగా ఇంతకు ముందు యాక్సిడెంట్ జరిగిన సమయంలో మనం అక్కడ ఉంటే పోలీసు వారు వచ్చి మనని ఎవిడెన్స్ సాక్షం కింద ఏవైనా తప్పుడు సమాచారంతో కేసులు అవుతాయని భయంతో యాక్సిడెంట్ జరిగిన వ్యక్తిని మనకెందుకులే అని వదిలేసి వెళ్లేవారు ఇప్పుడు అలా కాకుండా తక్షణమే పోలీసు వార్కి గాని 108 సిబ్బందికి గాని సమాచారం ఇచ్చి తగు ప్రాథమిక చర్యలు తీసుకొని హాస్పటల్ కు చేర్పించితే ఆ నిండు ప్రాణం కొంత మేరకు ప్రాణాప్రాయస్థితిలో నుండి బతికే అవకాశం ఉంటుంది కాబట్టి పోలీసు వారు నిర్వహించిన గోల్డెన్ హవర్ కాన్సెప్ట్ కింద ఎవరైనా సరే మనకు తెలిసిన వ్యక్తి అయినా తెలువని వ్యక్తి అయినా యాక్సిడెంట్ జరిగినప్పుడు తక్షణమే స్పందించి వారికి సహాయం చేయాలని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై హరికృష్ణ మరియు వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో టేకులగూడెంలోని యువకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు

# ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్కో సీఎండీతో చర్చలు జరగనున్న నేపథ్యంలో వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు










**మన దునియా, వాజేడు, ఏప్రిల్ 17**

ప్రజాభవన్లో విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కలిసి తమ సమస్య లను నవించారు సమస్యల పరిష్కారానికి చర్చల ద్వారానే ముందుకు వెళ్లాలని ట్రాన్స్కో సీఎం డి తో వెంటనే సమావేశమై అంశాలపై చర్చించాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు ఈ సందర్భంగా ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ సీ ఎం డి తో చర్చలు జరగనున్న నేపథ్యంలో వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులతో చర్చలకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలను మెప్పించే విధంగా పనిచేయాలని సూచించారు వేసవిలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉంది ఈ సమయంలో ఆకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరికాదని పేర్కొన్నారు సమస్య లను చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంలో సమస్యలను పరిష్కారం చేస్తామనితెలిపారు ఉద్యోగ సంఘాలుఎప్పుడు వచ్చిన ప్రభుత్వంచర్చలకు సిద్ధంగా ఉంది పరిష్కరించగలిగే అంశాలపై సీఎం డి కృష్ణ భాస్కర్ తోచర్చలు జరిపి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు ఈ సమావేశంలో అద్దంకి దయాకర్ అర్టీజన్ల జేఏసీ నాయకులు పాల్గొన్నారు

# వీగిపోయిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 17**




న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ బిల్లులో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. మూడింట రెండొంతుల మెజారిటీకి అవసరమైన 326 ఓట్లను ఎన్డీయే సాధించలేకపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. కాగా, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించారు..

# డిప్యూటీ చైర్మన్ గా హరివంశ నారాయణ్ సింగ్, హ్యాట్రిక్!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 17**



భారత పార్లమెంటు లోక్ సభలో ఎన్డీయే తన పట్టు ను మరోసారి చాటుకుంది. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్, వరుస గా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికై అరుదైన రికార్డు సృష్టించారు. ఎన్డీయే తరపున కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ ఆయ న పేరును ప్రతిపాదించగా, విపక్షాల నుంచి ఎవరూ పోటీకి రాకపోవడంతో హరివంశ్ ఎన్నిక లాంఛనమైంది.ఈ మేరకు రాజ్యసభ చైర్మన్ అధికా రికంగా ప్రకటన చేయగానే సభలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా ప్రధాని మోదీ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను అభినందిస్తూ ప్రశంసల జల్లు కురిపించారు. ఒక సాధారణ గ్రామం నుంచి ప్రయాణాన్ని మొదలుపెట్టి, జర్నలిజం రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, నేడు పార్లమెంటరీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న హరివంశ్ ప్రస్థానం స్ఫూర్తిదాయకమని ప్రధాని పేర్కొన్నారు. సభను నిష్పక్షపాతంగా, హుందాగా నడపడంలో ఆయనకు ఉన్న నేర్పు పెద్దల సభకు ఒక అలం కారమని కొనియాడారు. కేవలం అధికార పక్షమే కాకుండా, విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సహా ఇతర సభ్యులు కూడా ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. సభా మర్యాదలను కాపాడుతూ, అందరినీ కలుపుకుని పోతారనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. మొత్తానికి ఈ ఏకగ్రీవ ఎన్నికతో రాజ్య సభలో ఎన్డీయే వ్యూహం ఫలించినట్లయింది.

# రాయచోటి: శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: సీఐ

**మన దునియా,రాయచోటి:ఏప్రిల్ 17**



రాయచోటిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ వెంకటాచలపతి హెచ్చరించారు. డీఎస్పీ కృష్ణమోహన్ ఆదేశాల మేరకు కొత్తపల్లిలో పోలీసు సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా యువత గంజాయి, సొల్యూషన్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉన్న ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాయచోటిలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని, రాత్రి 10:30 తర్వాత అత్యవసరం అయితే తప్ప బయట తిరగకూడదన్నారు. వ్యాపారులు కూడా సమయానికి దుకాణాలు మూసివేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు...

# అమావాస్య సందర్భంగా పిత్ర దేవతలను స్మరించుకుంటూ సభ్యులు ప్రత్యేక సేవా

**మన దునియా,హనుమకొండ/వరంగల్:ఏప్రిల్ 17**




అమావాస్య సందర్భంగా పితృ దేవతలను స్మరించుకుంటూ సభ్యులు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పితృ దేవతలకు నైవేద్యం సమర్పించి, సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం చేపట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి భరత్, పున్నం కుమారస్వామి, కమ్మ రాంమోహన్, సారంగపాణి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పితృ దేవతల ఆశీర్వాదం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## కాంగ్రెస్ పార్టీలో మూడు సంవత్సరాలు పనిచేసిన అభ్యర్థులకే మండల డివిజన్ పట్టణ అధ్యక్ష పదవులు

**మన దునియా ,వాజేడు, ఏప్రిల్ 17**

జిల్లా అధ్యక్షులకు( డిసిసి), ఎమ్మెల్యేలు పోటీ చేసిన అభ్యర్థులు ముఖ్యమైన సమాచారం ఏఐసీసీ ఆదేశాల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా మండల డివిజన్ పట్టణ కమిటీల నిర్మాణం చేస్తుంది అందులో భాగంగా మండల అధ్యక్షులు/పట్టణ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు నియమింపబడే వారు సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీలో కనీసం మూడు సంవత్సరాలు పని చేసి ఉండాలి పని చేసిన వారిని మండల /పట్టణం /డివిజన్ /అధ్యక్ష పదవులకు ఎన్నిక చేయాల్సిందిగా కోరుచున్నాము అని తెలిపినారు


Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

CIRCULAR

16 ఏప్రిల్ 2026

చాలా ముఖ్యమైన ప్రకటన

జిల్లా అధ్యక్షులకు (డిసిసి), ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులకు ముఖ్యమైన సమాచారం...

నమస్కారం..

ఏఐసీసీ ఆదేశాల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల, డివిజన్, పట్టణ కమిటీల నిర్మాణం చేస్తుంది. అందులో భాగంగా మండలం అధ్యక్షులు/పట్టణ అధ్యక్షులు/ డివిజన్ అధ్యక్షులుగా నియమింపబడే వారు సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ లో కనీసం 3 సంవత్సరాలు పని చేసి ఉండాలి. కావున 3 సంవత్సరాలు పార్టీ లో పని చేసిన వారినే మండలం /పట్టణ/డివిజన్ అధ్యక్ష పదవులకు ఎన్నిక చేయాల్సిందిగా సూచిస్తున్నాము.

మీ

(బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎం.ఎల్.సి)
టీపీసీసీ అధ్యక్షులు

# అధికారుల అలజడితో.......
# అక్రమార్కుల్లో వణుకు

**డిసిపిఓ కు వంతపాడుతున్న డీడబ్ల్యూఓ**

**నకిలీ సర్టిఫికెట్ల విషయంలో బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించినట్లు గా వినికిడి**

**డి డబ్ల్యూ పై ప్రశ్నల వర్షం కురిపించిన ఏడిఏ**

**శాఖ ఉన్నత అధికారి డిడబ్ల్యుఓపై మండిపడినట్లుగా విశ్వసనీయ సమాచారం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో**

**మన దునియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా: క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 17**

అధికారుల అలజడితో అక్రమార్కుల్లో వణుకు జిల్లాలో అధికారుల కదలికలు ఒక్కసారిగా వేగం పుంజుకోవడంతో, అక్రమాలకు పాల్పడుతున్న వర్గాల్లో గుబులు మొదలైంది. ముఖ్యంగా నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం పెద్ద దుమారం రేపుతూ, శాఖలో సంచలనం సృష్టిస్తోంది. డిసిపిఓకు వంతపాడుతున్న డీడబ్ల్యూఓ పాత్రపై అనుమానాలు మరింత గట్టిపడుతున్నాయి. నకిలీ ధ్రువపత్రాల కేసులో బాధ్యులపై ఇప్పటివరకు చర్యలు లేకపోవడం పట్ల ఉన్నతాధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో ఏడీఏ, డీడబ్ల్యూఓను తీవ్రంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. “నివేదికలు ఉన్నా చర్యలు ఎందుకు లేవు?” అంటూ నిలదీసినట్లు వినికిడి. ఇక శాఖ ఉన్నతాధికారి కూడా డీడబ్ల్యూఓ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యతారాహిత్యాన్ని ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో శాఖలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బాధ్యులపై నిజంగా చర్యలు తీసుకుంటారా? లేక ఈ వ్యవహారం కూడా కాగితాలకే పరిమితం అవుతుందా? అన్నది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

డిసిపిఓకు అండగా డీడబ్ల్యూఓ? నిబంధనలు పక్కనపెట్టి వ్యవహారం!

జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న పరిణామాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. ముఖ్యంగా డిసిపిఓకు అండగా నిలుస్తున్న డీడబ్ల్యూఓ పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిబంధనలు పక్కన పెట్టి డిసిపిఓకు వంతపాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన స్థితిలో ఉండి, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా, డిసిపిఓను కాపాడటంలోనే డీడబ్ల్యూఓ నిమగ్నమై ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేకంగా నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో డిసిపిఓపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, డీడబ్ల్యూఓ మాత్రం మద్దతుగా నిలుస్తున్నారనే ఆరోపణలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో, వాటిని పక్కన పెట్టి ఒక అధికారిని కాపాడటానికి ప్రాధాన్యత ఇవ్వడం శాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని విమర్శకులు అంటున్నారు.

డి డబ్ల్యూఓపై ప్రశ్నల వర్షం కురిపించిన ఏడిఏ

శాఖలో నెలకొన్న వివాదాలు, ముఖ్యంగా నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం నేపథ్యంలో ఏడిఏ డీడబ్ల్యూఓ పై కఠిన ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని, డిసిపిఓకు వంతపాడుతున్నారనే ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఏడిఏ ప్రశ్నించినట్లు వినికిడి. అక్రమాలు బయటపడుతున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎందుకని, శాఖ పరపతిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న అంశాలపై స్పష్టత కోరినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నకిలీ సర్టిఫికెట్ల విషయంలో డీడబ్ల్యూఓ పాత్ర ఏమిటి? సంబంధిత అధికారులను కాపాడుతున్నారా? అనే అనుమానాలపై ఏడిఏ నేరుగా ప్రశ్నించినట్లు సమాచారం.ఈ పరిణామాలతో శాఖలో ఉత్కంఠ నెలకొంది. ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్నది ఆసక్తికరంగా మారింది.





# తప్పు ట్రైన్ ఎక్కితే దిగిపోవడమే మంచిది..
# విడాకులపై స్పందించిన హన్సిక!

**సోహెల్ తో విడాకులు తీసుకున్న హన్సిక**

**తనకు వ్యక్తిగత ప్రశాంతతే ముఖ్యమని వెల్లడి**

**కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందన్న హన్సిక**

తెలుగు, తమిళ చిత్రాలతో ‘యాపిల్ బ్యూటీ‘గా పేరు తెచ్చుకున్న హన్సిక, తన విడాకుల వార్తలపై ఎట్టకేలకు మౌనం వీడారు. భర్త సోహెల్ కతురియాతో నాలుగేళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ ముంబై కోర్టులో విడాకులు తీసుకున్నట్లు వస్తున్న వార్తలపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. “మనం తప్పు ట్రైన్ ఎక్కామని తెలిసినప్పుడు, వీలైనంత త్వరగా దిగిపోవడమే మంచిది“ అంటూ వైవాహిక బంధం ముగియడంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. తన నిర్ణయం పట్ల తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆమె స్పష్టం చేశారు. జనాలకు హెడ్ లైన్స్, క్లిక్ బైట్స్ కావాలి కానీ, తనకు వ్యక్తిగత ప్రశాంతత అంతకంటే ముఖ్యమని హన్సిక పేర్కొన్నారు. విడాకుల తర్వాత మానసిక ప్రశాంతత కోసం జపాన్ వెళ్లి వచ్చానని, ఈ కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందని తెలిపారు. 2022లో అట్టహాసంగా జరిగిన ఈ వివాహం, ఓటీటీలో డాక్యుమెంటరీగా కూడా విడుదలైంది. అప్పట్లో హన్సిక తన స్నేహితురాలి మాజీ భర్త అయిన సోహెల్ ను పెళ్లాడడం చర్చనీయాంశం అయింది. ఇప్పుడు వీరిద్దరి బంధం కూడా ముగియడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఏదేమైనా, తన శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తూ హన్సిక తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com